REGD : NO H 18 ఏడిప్రతి 0-20పై. 20-8-65 శుక్రవారం


# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 37 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 33



జమీన్ రైతు విద్యా సంచిక

27-8-65 తేది మామూలుసంచికతోబాటు వెలువడుతుంది

ప్రత్యేక వ్యాసాలు – చిత్రాలతో సంచిక విషయపూర్ణంగా ఆకర్షణీయంగా వుంటుంది.


# శ్రీ చెంచురామానాయుడుకి మంత్రిత్వం

## ఏ.సి. చేతిలోని 'నిప్పు' పోయింది, 'నీరు' నిల్చింది, ఆహారం వచ్చింది

మంత్రివర్గవిస్తరణలో, శాఖల పునర్విభజనలో ముఖ్యమంత్రిగారి వైఖరి, వర్గ అనాహితమూకాదు, ఆశ్చర్యమూ కాదు. వారు కొంత స్వేచ్ఛగా, స్వతంత్రంగా వ్యవహరించారు. వ్యక్తిత్వాన్ని కొంచెం నిలబెట్టుకున్నారు. అంతే!

నెల్లూరుజిల్లాకుచెందిన శ్రీ నలమోతు చెంచురామానాయుడుగారికి, పశ్చిమగోదావరికిచెందిన శ్రీ కానేటి వీరరాఘవులు గారికి క్రొత్తగా మంత్రిత్వాలనిచ్చారు.

మంత్రివర్గంలో కమకు క్యాబినెట్ హోదాగల అదనపు ప్రాతినిధ్యంకావాలని, హరిజనులు శ్రీ నీలం సంజీవరెడ్డిగారి ముఖ్యమంత్రిత్వంనుండి కోరుతుండిన కోర్కెను, చేస్తుండిన ఆందోళనను శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ఆదరించారు. న్యాయవాదపట్టంగల శ్రీ వీరరాఘవులును క్యాబినెట్ మంత్రిగా తీసుకున్నారు. మంత్రిగా తీసుకోవడమేగాదు; ఈ ప్రణాళికా



శ్రీ నలమోతు చెంచురామానాయుడు

నెల్లూరుకు వారికి పోటీగా రెండవమంత్రిత్వాన్ని యివ్వడం; సుబ్బారెడ్డిగారి ప్రాధా

పోలేదంటారు. ప్రత్యేకకారణాలు లేకుండా అదనంగా వంపకమైనశాఖలు: ముఖ్యమంత్రికి విద్యుచ్ఛక్తి; గృహనిర్మాణం డాక్టరు లక్ష్మీనరసయ్య; దేవాదాయం పి. వి. నరసింహారావు;మత్స్యశాఖ తోట రామస్వామి. అనారోగ్యంతో చికిత్సపొందుతున్న శ్రీ పి. వి. జి. రాజుగారి మంత్రిత్వాన్ని ఏ శాఖలేకుండా, అట్లనే వుంచారు. కొత్త మంత్రులిద్దరూ 22 తేది ఉదయం 8-45 గంటలకు ప్రమాణస్వీకారం చేస్తారట. క్రొత్తవారిద్దరితో చేర్చిమంత్రివర్గంసంఖ్య 16 అవుతుంది. ఇందులో 10 మంది క్యాబినెట్ మంత్రులు, ఆర్గురు స్టేట్ మంత్రులు.

ఈ మంత్రివర్గ విస్తరణ, శాఖల పునర్విభజన వ్యవహారంచూస్తే కేవలం నెల్లూరుజిల్లా కొరకు, ఏ. సి. సుబ్బారెడ్డి గారికొరకే చేశారా అనిపిస్తుంది. లేకుంటే,

నమైనది.ముఖ్యమంత్రినిర్వహించవలసింది. అట్లనే వ్యవసాయ, పశుగణాభివృద్ధిశాఖలు ప్రజలతో నిత్యసంబంధం కల్గించేవే. అన్నివిధాల ముఖ్యమైనవే. అందువల్ల జిల్లాకు అదనంగా యింకో మంత్రిత్వం రావడం తప్ప, ఏ. సి. కి అధికారంలోకాని, ప్రాధాన్యతలోకాని తగ్గిందేమీలేదు.

చెంచురామానాయుడుగారిని మంత్రివర్గంలోకి తీసుకోవాలని జూన్‌లో ముఖ్యమంత్రి నెల్లూరుకు వచ్చినపుడు శ్రీ బి. సి. కొండయ్య ప్రభృతులు సూచించినపుడు కొంత ఆశ్చర్యమే కలిగింది. ఇది జరగబోయేది కాదనే అభిప్రాయం కలిగింది. కొండయ్యలో ఈ సంకల్పం ఏ శుభఘడియలలో కలిగిందోకాని, జరిగితీరింది. కాని నాయుడుగారిని తీసుకోవాలనేసూచన జరిగిన తర్వాత, కొండయ్యగారిపేరు ప్రముఖంగా వినిపించింది. తర్వాత చెంచురామానాయుడు - కొండయ్యగారలలో యెవరో వొకరుఅవుతారనేవదంతులువినిపించాయి. కొండయ్యను తీసుకొనుటకు ముఖ్య

—కొరవ 7 వ పేజీలో

# కొండయ్య అభ్యర్థిత్వం–నాయుడు మంత్రిత్వం

యుగంలో ప్రధానమైన, వలుకుబడికి మూలమైనవాటిలో చేరిన పి. డబ్ల్యు. డి., హైవేస్,భవనాలశాఖలను వారికియిచ్చారు. చెంచురామానాయుడుగారిది వ్యర్థీయ అలపాటివలనే స్టేట్ మంత్రిత్వం. వీరికి మునిసిపాలిటీలు, అటవీశాఖలు యివ్వబడినవి.

హరిజనుడికి యింకోమంత్రిత్వం యివ్వడంలో విశేషంలేదు;అతనికి హైవేస్ వగైరా శాఖలు యివ్వడంలో ఆశ్చర్యంలేదు; కాని ఏ. సి. సుబ్బారెడ్డిగారి స్వంతజిల్లా అయిన

స్వతకు, వలుకుబడికి కీలకమైన శాఖలను తగ్గించి,గడ్డయిన, వివాదాస్పదమైన,ప్రజారంజకత్వానికిదూరంచేసే ఆహారంతోపాటు చిన్నవిగా పరిగణింపబడే వ్యవసాయం, పశుగణాభివృద్ధిశాఖలు యివ్వడంలోనే రాజకీయరహస్యం యిమిడివున్నదంటారు. అట్లనే శ్రీ అద్దూరు బలరామరెడ్డిగారి వ్యవసాయ, అటవీ, ఆహార, పశుగణాభివృద్ధి శాఖలు వూడబెరికి, వారికి రసహీనమైన విద్యాశాఖయివ్వడంలోకూడా విశేషం లేక

ఆలపాటి స్థానంలో కమ్మవారికి ప్రాతినిధ్యం యివ్వదలచుకుంటే యింకోజిల్లా దొరకక పోయిందా? చెంచురామానాయుడుగారికంటే ప్రముఖులైన వ్యక్తి కమ్మవారిలో లేకపోయారా? రాష్ట్ర రాజకీయాలలో ఏ. సి. విజృంభణను, నెల్లూరు జిల్లాలో ఆ వర్గం వారి విశృంఖల అధికార చెలాయింపును అరికట్టుటకు, జిల్లాలో 'బ్యాలెన్సు'ను కాపాడుటకు ముఖ్యమంత్రిగారు ఈ చర్యలు తీసుకున్నారని అభిప్రాయపడుతున్నారు. బ్రహ్మానందరెడ్డి–ఏ. సి. సుబ్బారెడ్డిగారలమధ్య చాల కాలంగా అభిప్రాయ భేదాలున్నాయని, వారిరువురు మమేకంగా వ్యవహరించలేక



పోతున్నారనే వదంతులు వుండినవి. అవి కేవలం వదంతులుకాదు, వాస్తవాలేనని అప్పుడప్పుడు వినిపిస్తుండిన కొన్ని కొన్ని విషయాలు చెప్తుండినా, యిప్పుడు అది నిజమేనని ప్రత్యక్షంగా దాటినట్లుయింది.

ఏ. సి.కి పవరు, భవనాలు, రోడ్లు పోయినా, ముఖ్యమైనశాఖలే అదనంగా వచ్చాయి.ఆహారశాఖయివ్వడు చాల ప్రాధా


వస్త్రమే అందం – అలంకారం

* * * * * *

మారింది కాలం - రోజుకు ఒక్కొక్క ప్యాషను - అందాలొలికించే రంగులు - కన్నులకు విందైనవి - రమణీయమైనవి - వచ్చియున్నాయి - పలురంగుల వస్త్రములు.

బెనారస్ - బెంగుళూరు - కతాన్,
నైలాన్ - టెర్లిన్ మొదలైనవి.
వెంకటగిరి - ధర్మవరం నేత చీరలు.
ధరలు సరసం.

విచ్చేయండి - ప్రోత్సహించండి.

ఫ్యాన్సీ సిల్కు హౌస్

(కృష్ణా అండ్ కో., ఎలక్ట్రికల్ ఎదురుగా)
ట్రంకురోడ్డు—నెల్లూరు.



**** రైతులకు శుభవార్త ****



"జెటార్ హిందూస్థాన్"

ట్రాక్టర్లు

స్పేర్ పార్టులు

మావద్ద ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన "జెటార్" హిందూస్థాన్ డీజల్ ట్రాక్టర్లు - వాటి స్పేర్‌పార్టులు రెడీస్టాకునుండి యెల్లప్పుడు దొరకును.

సర్వీసింగ్ మా ప్రత్యేకత

"జెటార్ హిందూస్థాన్" 35 హెచ్. పి. డీజల్ ట్రాక్టరు బరువు తక్కువలో అమర్చబడినది - దమ్ము చేయుటలో ప్రసిద్ధి కెక్కినది. ఎలెక్ట్రికంట్రోలు వున్నది.

ధర : రూ. 12,500/- లు.

(డెలివరి చార్జీలు – పన్నులు అదనం)

"జెటార్ హిందూస్థాన్" 50 హెచ్. పి. డీజల్ ట్రాక్టరు పెద్ద బరువులు లాగుటకు ప్రసిద్ధికెక్కినది.

ధర : రూ. 17,400/- లు.

(డెలివరి చార్జీలు – పన్నులు అదనం)

డిస్ట్రిబ్యూటర్స్

పద్మజా కమర్షియల్ కార్పొరేషన్

గాంధినగర్ (జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంకు ప్రక్కన)
ట్రంకురోడ్డు—నెల్లూరు

హెడ్‌ఆఫీసు : గవర్నరుపేట – విజయవాడ-2.




## చిన్న చెరుకూరు న్యూట్రిషన్ ప్రోగ్రాం

- తోటమాలి లేకుండా తోట—
- చెట్టు చేమ లేకుండా పందిటిగుంజలు—
- విత్తనాలు లేకుండా ఎరువులు, తెగుళ్ల మందులు

## పరిహాసంపాలవుతున్న మన పథకాలు!

నెల్లూరుకు నాలుగైదుమైళ్ల దూరంలో వుంది చిన చెరుకూరు. చిన చెరుకూరంటే తెలుసుగదా!— స్వార్థరహితమైన దీనజన సేవంటే ఏమిటో, గ్రామాభివృద్ధికృషి అంటే ఏమిటో, గాంధేయమార్గమంటే ఏమిటో, సర్వోదయమంటే ఏమిటో శ్రీ వేమారెడ్డి రామరాఘవరెడ్డిద్వారా ఋయిట ప్రపంచానికిచాటిన ఆదర్శగ్రామం చిన చెరుకూరు. సమాజాభివృద్ధి కార్యక్రమానికిముందే; పంచాయతీ రాజ్యానికిముందే ఆ ఆదర్శాలను, కార్యక్రమాలను అమలు జరుపుకున్న అభినాతనగ్రామం, ఎందు వల్లనో ఆ గ్రామాభివృద్ధి అంతటితో ఆగిపోయింది. పంచాయతీరాజ్య ప్రభావం ఆ గ్రామందిన పొత్తుగా కనపడనివిస్తుంది.

ఆ గ్రామంలో సీనియర్ బేసిక్ స్కూలు వున్నది. బాలురకు, బాలికలకు హాస్టళ్లున్నవి. అనాధశరణాలయం వున్నది. హాస్పిటల్ వున్నది. కమ్యూనిటీహాలు, లేడీహోమున్నవి. ఈ సంస్థలన్నీవున్న వీధి చూస్తే ఆవాతావరణమే ఎంతో ఆనందంగా వుంటుంది. ఇవన్నీ పాత సంస్థలు. క్రొత్తగా నెలకొల్పబడేవన్నీ, నెలకొల్పినంత సేపు వుండడంలేదు. కోళ్ల పెంపకశిక్షణకేంద్రం, కీవిలేజిసెంటరు ఇవన్నీ ఈ జాబితాలోకి వస్తాయేమో! మొన్న బస్‌లో వస్తుంటే, ఈ గ్రామంలోని ఒక సంస్థనుగూర్చి ఒకరు

—తరువాయి 11 వ పేజీలో

## కూనిరాగాలు

★★ లోకరిస్టు ★★

- ఇద్దరు ఏడుపీమణుల పరిశోధన వ్యాసంగం
- ఇక్కడకూడా 'సివిల్ లిబర్టీస్' సింగినాదం!

పరిశోధన అనేది అడుగునపడి పోతున్నది. ప్రామాణికమైన పరిజ్ఞానం ఎవరికీ అక్కరలేకుండా పోతున్నది ఈరోజుల్లో. అంతా ఆతురతతుల విజ్ఞానంతో పొంతలు కుట్టుకుంటున్నాం. దాలాదాలా విషయాలపై ఏదేదో పరిశోధనపేరుతో చాలా చాలామంది పిహెచ్.డి. పట్టాలు పొందుతున్నారు, డాక్టరేట్‌లు అనిపించుకొంటున్నారు. కాని ఇందులో చాలికమైన థీసిస్‌లో, ప్రామాణికమైన స్థాయిలో కొనసాగడంలేదు.

ఇటీవల తెలుగులో స్థిరం యీ పరిశోధన వ్యాసంగం విస్తరించి కొంత అదనికే కెను సంతరించుకొని కొందరు పిహెచ్. డి. పట్టాలు పొందుతున్నారు.

—తరువాయి 7-వ పేజీలో

# పండితాచార్యులుగా సార్థకజన్ములైన 'విద్యారత్న' శ్రీ గుర్రం సుబ్బరామయ్య

## నిడుబ్రోలు కళాశాలలో ఘనమైన వీడ్కోలు సన్మానం

'విద్యారత్న' శ్రీ గుర్రం సుబ్బరామయ్యగారు అక్షరాలా 'వెటరన్ టీచర్', ఆరాధ్యులైన ఆచార్యులు, సందేహంలేదు. దాదాపు నాలుగుదశాబ్దాలపాటు నెల్లూరు కళాశాల అధ్యాపకులుగా ప్రఖ్యాతిగల వారి విశేషానుభవసంపద అమూల్యమైనదని. అధ్యాపకులుగా వారు అత్యంత గౌరవపాత్రులయ్యారు, తరతరాల విద్యార్థులను వారు తీర్చిదిద్దారు. నిడుబ్రోలులో శ్రీ పాములపాటి బుచ్చినాయుడుగారు కళాశాలను స్థాపించినప్పుడు నెల్లూరు కళాశాలలో ఆంధ్రోపన్యాసకులుగా రాజీనామా చేసిన శ్రీ సుబ్బరామయ్య ఆ కళాశాలకు మొదటి ప్రిన్సిపాల్‌గా 'ప్రవాసం' వెళ్లారు.



నిండు ఎనిమిదేళ్లు నిడుబ్రోలు కళాశాలకు ప్రిన్సిపాల్ పదవిని నిర్వహించి, అకళాశాల సర్వతోముఖాభివృద్ధికి నేతృత్వం వహించి దానిని వున్నతస్థితికి తెచ్చారు. మొన్నీమధ్య పదవీవిరమణ చేశారు.

వారి పదవీవిరమణను పురస్కరించుకొని నిడుబ్రోలు పి. బి. ఎన్. కళాశాల వారు ఘనమైన వీడ్కోలు సన్మానసభ ఏర్పాటుచేశారు. గుంటూరు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ చిన్నమనేని నరసింహారావుగారు అధ్యక్షత వహించారు. ప్రస్తుత ప్రిన్సిపాల్ శ్రీ గోగినేని శ్రీమన్నారాయణగారు ప్రారంభ వచనాలు పలికారు. అధ్యాపక బృందం తరఫున శ్రీ శరణు సాంబశివరావుగారు సన్మాన పత్రాన్ని

—తరువాయి 7 వ పేజీలో


మీ ప్రత్తి పంట లాభాలను

CYANAMID

మెలాథియోన్‌తో

అధికం చేయండి!

కీటకాల బెడద నుంచి ప్రత్తి తోటను కాపాడే క్షేమకరమైన క్రిమినాశని

**సయానమిడ్ మెలాథియోన్ శక్తివంతమైన సర్వవిధ క్రిమిసంహారిణి**

సయానమిడ్ మెలాథియోన్ బజారులో దొరికే ఏ ఇతర క్రిమినాశని కన్నా ఎక్కువ రకాల కీటకాలనూ, చీడలనూ అద్భుతంగా నిర్మూలిస్తుంది. 90 రకాల పంటలను నాశనం చేసే నూరు రకాల చీడపురుగులనూ, పశువులనూ, కోళ్లనూ, జంతువులనూ, మనుషులనూ హాని కలిగించే కీటకాలనూ సంహరిస్తుంది. ప్రతి పంటకి పరమ శత్రువులైన ఎఫిడ్స్, కాటన్ బగ్స్, కాటన్ జాసిడ్స్, కాటన్ లీఫ్-రోలర్స్, కాటన్ ప్లాంట్ లైస్, కాటన్ వైట్ ఫ్లైస్, థ్రిప్స్ వంటి అనేక చీడలను క్షణంలో నాశనం చేస్తుంది. సయానమిడ్ మెలాథియోన్ ఒక్క చుక్క వేస్తే చాలు, వేలకొద్దీ కీటకాలు వెంటనే చస్తాయి! పైగా ఇతర క్రిమినాశక ద్రవ్యాలకు లొత్తగా మొండికెత్తిన కీటకాలను కూడా ఇది తుదముట్టిస్తుంది.

**అయినా సయానమిడ్ మెలాథియోన్ క్షేమకరమైనది**

సయానమిడ్ మెలాథియోన్ క్షేమకరమైనది కనుకనే చెరకు తోటకి ఏ హానీ కలగదు; పశువులకూ, కోళ్లకూ, పొలంలో పనిపాటలు చేసే వారికీ ఏ ప్రమాదమూ జరగదు; తోటలో చల్లేటప్పుడు ముసుగు వేసుకోనక్కరలేనంత క్షేమకరమైనది.

**సయానమిడ్ మెలాథియోన్ చల్లండి... ఏ ఏటికా యేడు ఏ పంటకా పంట పుష్కలంగా పండించండి**

CYANAMID

మెలాథియోన్



పంట చీడలకు క్షయకరం
పల్లె రైతులకు క్షేమకరం






MCI • TL

సయానమిడ్ ఇండియా లిమిటెడ్, పోస్ట్ బాక్సు 1994, బొంబాయి 1.



# శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్

(ఇండస్ట్రియల్ ఎస్టేట్ - నెల్లూరు)

పాలిథీన్ సంచులు, షీట్లు; కారిగేటెడ్ అట్టలు, పెట్టెలు, రోల్సు; వాటర్‌ప్రూఫ్ కాగితం
ఉత్పత్తిచేయు పారిశ్రామికసంస్థ

**శ్రావణ బహుళ దశమి ఆదివారం 22-8-65 తేది సా. 6-15 గం.**

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక, పరిశ్రమలశాఖామాత్యులు

## డాక్టరు మర్రి చెన్నారెడ్డిగారిచే

ప్రారంభోత్సవము జరుపబడును

ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్, ఆహార, వ్యవసాయ శాఖామంత్రి

## శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు

అధ్యక్షత వహింతురు

తామెల్లరూ విచ్చేసి ఈ నూత్న పారిశ్రామిక సంస్థను ఆశీర్వదించప్రార్థన.

భవదీయులు

అల్లంపాటి రామిరెడ్డి — నూకలపాటి రామిరెడ్డి

పార్టనర్సు

Printed and published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)